

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 330 ఎడిటర్: కె.యువరాజ్ బుధవారం 9-9-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు





హైదరాబాద్, సెప్టెంబర్ 8 (వన్‌నేషన్): తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిశారు. మంగళవారం అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్‌లో ప్రసాద్‌ను పరామర్శించారు. సోమవారం అసెంబ్లీ ఎదుట జరిగిన పరిణామాలపై స్పీకర్‌ను ముఖ్యమంత్రి ఓదార్చారు. ప్రసాద్‌పై వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యలపై ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఆవరణలో అధికారులపై దాడుల ఘటనపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. మహిళా అధికారుల పట్ల బీఆర్ఎస్ నేతల అనుచిత ప్రవర్తనపై విమర్శలు గుప్పించింది. స్పీకర్‌ను అసభ్య పదజాలంతో దూషించడం ప్రజాస్వామ్యానికి అవమానమని ప్రభుత్వం భావిస్తోంది.

ఈ క్రమంలో నిన్నటి ఘటనలపై మీడియాలో ప్రముఖంగా వచ్చిన కథనాల నేపథ్యంలో స్పీకర్‌ను సీఎం పరామర్శించారు. ఈరోజు(మంగళవారం) అసెంబ్లీకి వచ్చిన వెంటనే స్పీకర్ ఛాంబర్‌లో ప్రసాద్ కుమార్‌ను ఓదార్చారు. తనను వ్యక్తిగతంగా దూషించటంతో స్పీకర్ కంట తడి పెట్టుకున్న దృశ్యాలపై ముఖ్యమంత్రి తీవ్ర ఆవేదన చెందారు. బాధ్యులపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని స్పీకర్‌కు హామీ ఇచ్చారు. ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అసెంబ్లీ గౌరవం, రాజ్యాంగ పదవుల ప్రతిష్ఠ కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.




- వెలిగొండలో ఈ సీజన్‌లో 10.7 టీఎంసీల నిల్వ - చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లు - నేడు రాష్ట్రవ్యాప్తంగా 'నిజం గెలిచింది' పేరిట దీపాల ప్రదర్శన

అమరావతి, సెప్టెంబర్ 8 (వన్‌నేషన్): మూడేళ్లలో రూ.35వేల కోట్లతో రాష్ట్రంలోని 36 సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి చరిత్ర సృష్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం టీడీపీ లీడర్‌షిప్ కాంక్లేవ్ రెండో రోజున ఆయన మాట్లాడారు. "వంశధార, గోదావరి, కృష్ణా, తుంగభద్ర, కావేరి, పెన్నా నదులు అనుసంధానమైతే రిజర్వాయర్లన్నీ నింపుకోవచ్చు. వెలిగొండలో ఈ సీజన్‌లో 10.7 టీఎంసీలు నిల్వ చేసుకుంటున్నాం. వచ్చే ఏడాది 50 టీఎంసీలు నిల్వ చేస్తాం. పోలవరంలో ఫేజ్–2 పూర్తితో 190 టీఎంసీల వరకు నిల్వ చేసుకోవచ్చు. బొల్లాపల్లి నిర్మిస్తే 350 టీఎంసీలు నిల్వ చేసుకోవచ్చు. కడప జిల్లాలోని ప్రాజెక్టులతో సుమారు 100 టీఎంసీలు నింపుకొనే అవకాశం ఉంది. నెల్లూరు జిల్లాలో సోమశిల, కండలేరు జలాశయాలున్నాయి. అన్నీ పూర్తిచేసుకుంటే రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో 1,250 నుంచి 1,400 టీఎంసీలు నిల్వ చేసుకునే వెసులుబాటు కలుగుతుంది. నీళ్లు బయట నుంచి నదుల గుండా రావడం ఎంత ముఖ్యమో, మన ప్రాంతంలో కురిసిన వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చడం కూడా అంతే ముఖ్యం. భూగర్భ జలాలు పెరిగితే, విద్యుత్తుకు పెట్టే సబ్సిడీ వ్యయం కూడా తగ్గించవచ్చు. ట్రాన్స్‌మిషన్ ఖర్చులు కూడా తగ్గుతాయి." అని సీఎం తెలిపారు. 'రాష్ట్ర స్థూల అభివృద్ధితో నియోజకవర్గ స్థాయి అభివృద్ధి అనుసంధానం కావాలని

3లో

## పార్టీ.. పర్సనల్.. ప్రభుత్వం

- మూడు 'పీ'లను అంతా పాటించాలి - కలిసికట్టుగా రాష్ట్రాన్నీ, పార్టీనీ నడిపిద్దాం - వైసీపీ అబద్ధాలు చెప్పినంత ఈజీగా మనం నిజాలను చెప్పలేకపోతున్నాం: లోకేశ్



అమరావతి, సెప్టెంబర్ 8 (వన్‌నేషన్): పార్టీ, పర్సనల్, ప్రభుత్వం....అనే మూడు 'పీ'లను అంతా పాటించాలని టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ కోరారు. కార్యకర్తల పోరాటం, త్యాగాల వల్లే అధికారంలోకి వచ్చామన్నారు. ఎన్నికల్లో గెలవాలంటే బలహీనతల్ని గుర్తించి అధిగమించాలని తెలిపారు. టీడీపీ కాంక్లేవ్ ముగింపు సభలో లోకేశ్ మాట్లాడారు. "మనందరం నాయకులుగా ఇక్కడ కూర్చున్నామంటే, అందుకు కార్యకర్తల పోరాటాలు, త్యాగమే కారణం. ఇది రొటీన్ కాంక్లేవ్ కాదు. నాయకులకు శిక్షణ ఇచ్చేందుకే దీనిని పెట్టాం. కార్యకర్తలకు, ప్రజలకు నాయకులు ఎలా దగ్గర కావాలి, పార్టీ బలోపేతం కోసం ఏం చేయాలనే అంశాలపై చర్చించేందుకు ప్రతి మూడు నెలలకోసారి కాంక్లేవ్ నిర్వహిస్తాం" అని తెలిపారు. 2019లో తాను తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసి మంగళగిరిలో 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయానని, కానీ 2024లో 91వేల మెజార్టీతో గెలుపొందానని తెలిపారు. "నాయకులకు వారి బలహీనతలేంటో

4లో

## నేటి నుంచి మట్టి గణేశ్‌ల పంపిణీ



హైదరాబాద్, సెప్టెంబర్ 8 (వన్‌నేషన్): గణేశ్ చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి గణనాథులనే ప్రతిష్ఠించాలని హెచ్ఎండీఏ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా పర్యావరణ హితం కోరుతూ నగరవాసులకు 1.33 లక్షల మట్టి గణనాథులను బుధవారం నుంచి ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు పేర్కొంది. నగర వ్యాప్తంగా 34 ప్రాంతాల్లో మట్టి గణనాథులను పంపిణీ చేయడానికి అధికారులు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు.

1.33లక్షల మట్టి గణనాథుల్లో 53వేల ప్రతిమలు ఒక అడుగు ఎత్తుతో ఉండగా.. 80వేల ప్రతిమలు 8ఇంచుల ఎత్తుతో ఉన్నాయి. హెచ్ఎండీఏ పంపిణీ చేయనున్న విగ్రహాలకు సంబంధించిన ఇతర వివరాలకు ఎగ్జిక్యూటివ్

3లో




# కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారులు సస్పెండ్ చేయాలి

**-సస్పెండ్ అయిన ఉపాధ్యాయుడు ఖజాభాషతో భేరసారాలు - సస్పెండ్ అయిన ఉపాధ్యాయుని ఎస్ సి ఆర్ టి ట్రైనింగ్ క్లాసెస్ నందు రిసోర్స్ పర్సన్ గా ఎలా వినియోగించుకుంటారని విద్యార్థి సంఘాల ఆగ్రహం**



**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 8 వనేషన్ ప్రతినిధి:** కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ గారిని తక్షణమే సస్పెండ్ చేయాలని యుఎస్ఎఫ్ఐ, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి, యువజన సమాఖ్య నాయకులు ఉదయ్, శేఖర్ నాయుడు మంగళవారం రోజున ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఉద్దేశించి మాట్లాడాలి వారు మాట్లాడుతూ గత జూన్ ఆరో తారీఖున సస్పెండ్ చేసిన దుబారి ఖాజాభాష గారు ప్రభుత్వ ఉపాధ్యాయుడైయుండి ప్రైవేటు కోచింగ్ సెంటర్లు నిర్వహించడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ విద్యార్థి సంఘం నాయకులు ఇచ్చిన ఫిర్యాదుకు స్పందించి విద్యాశాఖ ఉపాధ్యాయుని సస్పెండ్ చేసిందని ఆరు నెలల కాలం పాటు సస్పెన్షన్ ఎదుర్కొన్నటువంటి ఉపాధ్యాయుడిని ఏ విధంగా తిరిగి క్లస్టర్ క్లాసెస్ ట్రైనింగ్ నందు రిసోర్స్ పర్సన్ గా వినియోగించుకుంటారని దీనిలో విద్యాశాఖ అధికారుల అలసత్వం మరియు దుబారి కాజా భాషా గారితో విద్యాశాఖ అధికారులు చేస్తున్న బేరసారాలే కారణమని విద్యార్థి సంఘ నాయకులు ఆరోపించారు సస్పెన్షన్ ఎదుర్కొంటున్నటువంటి కాజా భాషా గారిపై విద్యార్థి సంఘం నాయకులు చైల్డ్ రెడ్ కమిషన్ను ఆశ్రయించామని ఆ ఎంక్వయిరీ పూర్తయినంతవరకు తిరిగి విధుల్లో కి తీసుకోకూడదని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా తూప్రాన్ హైస్కూల్ టీచర్ చందర్ రావుకు ఘన సన్మానం

**- రవీంద్రభారతిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా టీచర్స్ హానరింగ్ కార్యక్రమం - తూప్రాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోషల్ టీచర్ చందర్ రావును సత్కరించిన లయన్స్ గవర్నర్ డాక్టర్ విజయలక్ష్మి**




**తూప్రాన్/హైదరాబాద్, సెప్టెంబర్ 8, (వన్‌నేషన్):** తూప్రాన్ లయన్స్ క్లబ్‌కు గర్వకారణంగా నిలిచిన తూప్రాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోషల్ టీచర్ చందర్ రావు సార్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యా యుడిగా ఎంపిక కావడంతో ఆయనను హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక రవీంద్రభారతిలో మంగళవారం ఘనంగా సన్మానించి సత్కరించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో లయన్స్ గవర్నర్ లయన్ డాక్టర్ ఎం. విజయలక్ష్మి చేతుల మీదుగా చందర్ రావుకు ఘన సత్కారం అందించారు. ఉపాధ్యాయ వృత్తికి విశిష్ట సేవలందిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి గౌరవించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై రవీంద్రభారతిలో లయన్స్ గవర్నర్ చేతుల మీదుగా సత్కారం అందుకున్న చందర్ రావుకు తూప్రాన్ లయన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.



### ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

కార్యక్రమం ఉదయం స్వాగత నృత్యంతో ప్రారంభమైంది. శ్రీమతి సాగి మేధా రావు శాస్త్రీయ నృత్యంతో అతిథులకు స్వాగతం పలికారు. అనంతరం లయన్ రమేష్ బాబు పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ విశేషంగా ఆకట్టుకుంది. శ్రీమతి మేధా రావు ప్రదర్శించిన శివాష్టకం నృత్యం ప్రేక్షకులను అలరించింది. ఈ కార్యక్రమంలో లయన్ కె. రమేష్ బాబు, డీఎస్ టీచర్స్ హానరింగ్ కార్యక్రమం, డీసీటి సుజాత, డీసీఎస్ రామ్ మనోహర్, డిస్ట్రిక్ట్ మెంటర్ నాగరాజు, పీడీజీ సూర్యరాజ్, ఎండీ ఎఫ్‌డబ్ల్యూసీ సునీత ఆనంద్, సెకండ్ వీడీజీ టి. పద్మావతి, ఫస్ట్ వీడీజీ డి. నరసింహరాజు, ఎండీ జీఎంటీ పి. బసవేశ్వరరావు, డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎం. విజయలక్ష్మి, ఎంసీసీ ఎ. అమర్‌నాథ్ రావు, ముఖ్య అతిథి పీఐడీ బాబు రావు తదితరులు పాల్గొన్నారు. పీడీజీ జీఆర్ సూర్యరాజ్, ఎండీ ఎఫ్‌డబ్ల్యూసీ సునీత ఆనంద్, సెకండ్ వీడీజీ టి. పద్మావతి, పస్ట్ వీడీజీ డి. నరసింహరాజు, ఎండీ జీఎంటీ పి. బసవేశ్వరరావు సందేశాలు అందించారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎం. విజయలక్ష్మి ప్రసంగించి ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఎంసీసీ ఎ. అమర్‌నాథ్ రావు కూడా ఉపాధ్యాయులను అభినందిస్తూ మాట్లాడారు. ముఖ్య అతిథి పీఐడీ బాబు రావు ప్రసంగించారు.

### చందర్ రావుకు ప్రత్యేక గౌరవం

ప్రాంతాల వారీగా నిర్వహించిన టీచర్స్ హానరింగ్ కార్యక్రమంలో తూప్రాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోషల్ టీచర్ చందర్ రావును రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించారు. లయన్స్ గవర్నర్ లయన్ డాక్టర్ ఎం. విజయలక్ష్మి చేతుల మీదుగా ఆయనకు సత్కారం అందడంతో తూప్రాన్ లయన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, చందర్ రావు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సన్మానం అందుకున్న ఉపాధ్యాయుల తరఫున ఒక ఉపాధ్యాయుడు, ఒక మహిళా ఉపాధ్యాయురాలు తమ స్పందనలను తెలియజేశారు. అనంతరం పీడీజీ ప్రతినిధిగా ఒకరు, జిల్లా మెంటర్ లయన్ నాగరాజు ఆధ్వర్యంలో అభినందనలు, సన్మాన కార్యక్రమాలు కొనసాగాయి. గత డీఎస్ టీచర్లకూ ఘన సత్కారం కార్యక్రమంలో గతంలో నిర్వహించిన డీఎస్ టీచర్స్ హానరింగ్ కార్యక్రమానికి సంబంధించిన ఉపాధ్యాయులను కూడా ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి గౌరవించడం సమాజానికి ఆదర్శమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. డీసీఎస్ రామ్ మనోహర్ సౌభాగ్య కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ గీతంతో కార్యక్రమం ఘనంగా ముగిసింది.

# ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ని కలిసిన ఎర్రకోట రాజీవ్ రెడ్డి



**కర్నూలు, సెప్టెంబర్ 8 (వన్‌నేషన్):** సెప్టెంబర్ 8 డి కాసిం వన్నేషన్ ప్రతినిధికర్నూలు పట్టణంలో జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారిని వైఎస్సార్సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఎర్రకోట రాజీవ్ రెడ్డి గౌరవప్రదంగా కలిసి ఎమ్మిగనూరు నియోజక వర్గంలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రత్యేకంగా గోనెగండ్ల, నందవరం మండలాల్లో జరుగుతున్న అక్రమ ఇసుక, గ్రావెల్ తవ్వకాలు, వాటిపై సంబంధిత అధికారులు తీసుకుంటున్న చర్యలు, అలాగే ఈ వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ఎస్పీ గారిని కోరారు.

అదేవిధంగా వైఎస్సార్సీపీ పార్టీ శ్రేణులపై గోనెగండ్ల మండలం, నందవరం మండలం పోలీస్ శాఖ కొందరు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదనే ఆరోపణలు ఉన్నాయని, కొన్ని సందర్భాల్లో సరైన విచారణ లేకుండానే కేసులు నమోదు చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పూర్తి వివరాలతో ఎస్పీ గారి దృష్టికి తీసుకెళ్లారు.

పోలీస్ శాఖ రాజకీయ పార్టీలకు అతీతంగా నిష్పక్షపాతంగా శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన బాధ్యత కలిగి ఉందని, కేసులు నమోదు చేసే ముందు వాస్తవాలను పూర్తిగా పరిశీలించి, ఇరుపక్షాల వాదనలు తెలుసుకుని చట్టప్రకారం వ్యవహరించేలా సంబంధిత మండలాల సీఐలు, ఎస్ఐలకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రాజీవ్ రెడ్డి గారు కోరారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, అక్రమ కేసులు నమోదు కాకుండా సమగ్ర విచారణ అనంతరం మాత్రమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారి దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళ్లారు.

### నియోజకవర్గంలో బెల్ట్ షాపులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

అలాగే ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని, గ్రామాల్లో ఎక్కడ చూసినా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు ప్రజల నుంచి వస్తున్నాయని రాజీవ్ రెడ్డి గారు ఎస్పీ గారి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ మద్యం విక్రయాల వల్ల కుటుంబాలు, యువత తీవ్రంగా నష్టపోతున్నారని, దీనిపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించి బెల్ట్ షాపులు, అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ప్రజలకు భద్రత కల్పించడం, అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం, రాజకీయాలకు అతీతంగా పోలీస్ వ్యవస్థ నిష్పక్షపాతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ గారిని ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారు కోరారు.

# గురురాజు దేశాయ్‌కి ప్రత్యేక ఆహ్వానం!



**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 8 డి కాసిం వన్ నేషన్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కార్యాలయంలో ఈరోజు శ్రీ వరసిద్ధి వినాయక యువక మండలి సభ్యులు, బీజేపీ కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి శ్రీ గురురాజు దేశాయ్ గారిని ప్రత్యేకంగా కలిసి వినాయక ఉత్సవాలకు ఆహ్వానించారు.

### యువతతో గురురాజు దేశాయ్ అనుబంధం!

యువత ముందుకు వస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని నమ్ముతూ... యువకులతో ఆత్మీయంగా మమేకమవుతున్న గురురాజ్ దేశాయ్ గారు.

### భక్తి... సేవ... ప్రజా సంబంధాలు!

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆశీస్సులతో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు ప్రజా సేవలోనూ ముందుకు సాగుదాం. ఎమ్మిగనూరు నియోజకవర్గం అసెంబ్లీ బీజేపీ కార్యాలయం వేదికగా యువత, ప్రజలు, నాయకుల మధ్య ఆత్మీయ సంబంధాలు మరింత బలోపేతం..

ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బిఎల్ నారాయణ, మాజీ కో కన్వీనర్ తోగోట నరసింహులు, నందవరం మండలం ఎల్ ఎల్ సి కాల్వ చైర్మన్ రామన్న గౌడ్, బీజేవైఎం ఎమ్మిగనూరు టౌన్ అధ్యక్షులు బంగి రాజేష్, ఎమ్మిగనూరు పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర, సీనియర్ నాయకులు కళ్ళెల్ శివ, బీజేవైఎం మండల అధ్యక్షుడు వాల్మీకిదండు వీరేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు డానియల్, రజక సంఘం నాయకులు హనుమన్న మరియు శ్రీ వరసిద్ధి వినాయక మండలి ఒక సమితి యువత పాల్గొన్నారు...

# 31 వార్డు కౌన్సిలర్ సతీష్ రెడ్డి ని సన్మానించిన జగ్గారెడ్డి, నిర్మల

**- స్వచ్ఛ వాయు సర్వేక్షణ-2026 రాష్ట్ర స్థాయి అవార్డు కు ఎంపికైన సంగారెడ్డి మున్సిపాలిటీ 31 వ వార్డు**



**సంగారెడ్డి, సెప్టెంబర్ 8 (వన్‌నేషన్):** స్వచ్ఛ వాయు సర్వేక్షణ--2026లో రాష్ట్ర స్థాయిలో సంగారెడ్డి మున్సిపాలిటీకి గుర్తింపు లభించడంతో పాటు, 31వ వార్డుకు రూ.10 లక్షల రూపాయల రివార్డు లభించిన సందర్భంగా వార్డు కౌన్సిలర్ జగ్గరి సతీష్ రెడ్డి ని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి లు సన్మానించారు. సంగారెడ్డి మున్సిపాలిటీలోని 31వ వార్డు కు సంబంధించి 100 శాతం డోర్ టు డోర్ కలెక్షన్, 60 శాతం సోర్స్ సెగ్రిగేషన్, వార్డుల్లో గ్రీన్ డెవలప్‌మెంట్ , ప్రతి వీధికి డ్రైనేజ్ క్లీనింగ్ చేపట్టడం వంటి అంశాలకు గాను ఈ అవార్డుకు ఎంపికయ్యారు. అవార్డు తో పాటు వార్డు అభివృద్ధికి రూ.10 లక్షల రివార్డు సైతం లభించినట్లు సతీష్ తెలిపారు. అవార్డు సాధించేందుకు సహకరించిన మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కమిషనర్తో పాటు ఇతర అధికారులకు , 31 వ వార్డు ప్రజలకు ఈ సందర్భంగా జగ్గారెడ్డి, నిర్మల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, నాయకులు జార్జ్,కూన సంతోష్, కిరణ్ గౌడ్, వార్డు నాయకులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ విధానాలు, ప్రజలకు మధ్య ఒక ద్విముఖ వారధిగా ప్రధాన పాత్ర పోషిస్తోన్న పీఐబీ:

# శ్రీ సిద్ధార్థ్ బోడ్కే, ఏడీజీ, పీఐబీ అహ్మదాబాద్

**అహ్మదాబాద్‌లోని ఎన్‌హెచ్ఎస్ఆర్‌సీఎల్, సబర్మతి హై-స్పీడ్ రైల్ మల్టీమోడల్ హబ్, సీఈపీటీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన తెలంగాణ మీడియా ప్రతినిధుల బృందం**



హైదరాబాద్, సెప్టెంబర్ 8 (వన్‌నేషన్): గుజరాత్ మీడియా పర్యటనలో ఉన్న హైదరాబాద్ పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) ఆధ్వర్యంలోని 10 మంది సభ్యుల తెలంగాణ మీడియా ప్రతినిధుల బృందం.. మొదటి రోజు అహ్మదాబాద్‌లోని కీలకమైన మౌలిక వసతుల కేంద్రాలు, విద్యా సంస్థలు, చారిత్రక ప్రదేశాలను సందర్శించింది.

గుజరాత్‌లో సమాచార- ప్రసార మంత్రిత్వ శాఖ చేపట్టిన కార్యక్రమాలు, అభివృద్ధి కార్యకలాపాలపై అవగాహన పొందడానికి పీఐబీ అహ్మదాబాద్ కార్యాలయంలో జరిగిన బ్రీఫింగ్ సెషన్‌తో ఈ బృందం పర్యటనను ప్రారంభించింది. తెలంగాణ మీడియా ప్రతినిధులతో మాట్లాడిన పీఐబీ అహ్మదాబాద్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ (ఏడీజీ) శ్రీ సిద్ధార్థ్ బోడ్కే ఐఐఎస్.. సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఘనతలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో కీలక భాగస్వామిగా మీడియా పోషిస్తున్న పాత్రను ప్రధానంగా చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు అందించటమే కాకుండా క్షేత్రస్థాయి నుంచి విలువైన అభిప్రాయాలను ప్రభుత్వానికి తిరిగి చేరవేయడంలో పీఐబీ ఒక కీలకమైన ద్విముఖ వారధిగా (టూ-వే బ్రిడ్జ్) పనిచేస్తుందని శ్రీ సిద్ధార్థ్ బోడ్కే చెప్పారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రకు గుర్తుగా మహాత్మా గాంధీ 1915లో దక్షిణాఫ్రికా నుంచి భారత్‌కు తిరిగి వచ్చిన తర్వాత ఏర్పాటు చేసిన చారిత్రక కొచ్‌రాబ్ ఆశ్రమాన్ని ఈ బృందం సందర్శించింది. ఆశ్రమానికి ఉన్న చారిత్రక ప్రాముఖ్యత, దాని పరిరక్షణ..



ప్రారంభంలో మహాత్మా గాంధీ ఆలోచనలను, జాతీయ స్వాతంత్ర్య పోరాటాన్ని రూపుదిద్దడంలో అది పోషించిన ప్రాథమిక పాత్ర గురించి మీడియా ప్రతినిధులకు వివరించారు.

అనంతరం ఈ బృందం అహ్మదాబాద్‌లోని ఆవాస ప్రణాళిక, డిజైన్ రంగంలో ప్రముఖ కేంద్రమైన సీఈపీటీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. సీఈపీటీ విశ్వవిద్యాలయ అధ్యక్షుడు ప్రొఫెసర్ బర్జోర్ మెహతా, సీనియర్ అధ్యాపకులు ప్రొఫెసర్ సాశ్వత్ బందోపాధ్యాయ, ప్రొఫెసర్ శాలిని సిన్హా, ప్రొఫెసర్ శివానంద్ స్వామి, ప్రొఫెసర్ సేజల్ పటేల్‌లతో జర్నలిస్టులు సమావేశమయ్యారు. పట్టణ ప్రణాళిక, రవాణా వ్యవస్థలు, సుస్థిర ఆవాస నిర్వహణ, వాస్తుశిల్ప రంగాల్లో విశ్వవిద్యాలయం బహుళ విభాగ విద్యా బోధన, అత్యాధునిక పరిశోధనలు, ఫలితాల ఆధారిత జోక్యాలపై ఈ చర్చలు దృష్టి సారించాయి.

నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్ఎస్ఆర్‌సీఎల్) కార్యాలయ సందర్శన, అత్యాధునిక సబర్మతి హై-స్పీడ్ రైల్ మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్ట్ హబ్‌ను పరిశీలించటంలో మీడియా ప్రతినిధుల మొదటి రోజు పర్యటన ముగిసింది. ముంబయి-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ (ఎంఏహెచ్ఎస్ఆర్) ప్రాజెక్ట్‌లో కొనసాగుతున్న పనుల గురించి ప్రతినిధి బృందానికి ఎన్‌హెచ్ఎస్ఆర్‌సీఎల్ ప్రజా సంబంధాల అధికారి శ్రీ అరుణ్ బరోట్‌తో కలిసి డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ ఆదిత్య సింగ్ వివరించారు. వివిధ రవాణా మార్గాల మధ్య ప్రయాణికులు ఎలాంటి అంతరాయం లేకుండా మారేలా రూపొందించిన సబర్మతి మల్టీమోడల్ హబ్‌ను మీడియా బృందం పరిశీలించింది. ఈ సదుపాయం రాబోయే హై-స్పీడ్ రైల్ టర్మినల్‌ను భారతీయ రైల్వే నెట్‌వర్క్, అహ్మదాబాద్ మెట్రో రైల్, బస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్‌తో (బీఆర్‌టీఎస్) అనుసంధానిస్తుంది. ఆధునిక ప్రయాణికుల సౌకర్యాలు, విశాలమైన పార్కింగ్ మౌలిక సదుపాయాలు, హరిత భవన ప్రమాణాలు దీని ప్రత్యేకతలు.

## చరిత్ర సృష్టిస్తాం

(1వ పేజీ తరువాయి)

కోరారు. "నియోజకవర్గ జీడీపీలో విజయవాడ సెంట్రల్, పాలకొల్లు, మండపేట, చిలకలూరిపేట, నెల్లూ రు సిటీ, తణుకు ముందున్నాయి. అభివృద్ధిపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెరిగేలా నాయకుల ప్రచార శైలి ఉండాలి. విమర్శలను కూడా సానుకూలంగా మార్చుకుని ప్రజల మద్దతు కూడగట్టాలి. మనం చేస్తున్న అభివృద్ధితో ఓటుబ్యాంకు పెంచుకుందాం. డేటా సెంటర్లకు కావాల్సిన ఐదు టీఎంసీల నీరు అసలు సమస్యే కాదు. పోలవరం ఎడమకాలువ ద్వారా రోజుకు 2 టీఎంసీలు తీసుకెళ్లే అవకాశం ఉంది. డేటా సెంటర్ల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయి.

## నేటి నుంచి మట్టి గణేశ్‌ల పంపిణీ

(1వ పేజీ తరువాయి)

ఇంజినీర్ వి.శ్రీనివాస్‌ను 9849906745 ఫోన్ నంబర్‌లో, డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గణేష్‌ను 7989371104 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

### పంపిణీ చేసే ప్రాంతాలు

9, 10 తేదీల్లో.. బండ్లగూడ బస్‌డిపో, సుందరయ్య పార్కు దగ్గర బుధవారం పంపిణీ చేయనుండగా.. జూబ్లీహిల్స్‌లోని ఆరోగ్యశ్రీ సైలెంట్ వ్యాలీహిల్స్, హైటెక్‌సిటీ శిల్పారామం, సైనిక్‌పురిలో భారతీయ విద్యా భవన్, కుందన్‌బాగ్ ఐఏఎస్ కాలనీ, మాదాపూర్ మైండ్‌స్పేస్ జంక్షన్, సరూర్‌నగర్ ప్రియదర్శిని పార్కు, నారాయణగూడ మెల్కోటే పార్కు, ఉప్పల్ శిల్పారామం, తార్నాక కమర్షియల్ కాంప్లెక్స్‌లో బుధ, గురువారాల్లో పంపిణీ చేయనున్నారు. అమీర్‌పేట మైత్రీవనంలో స్వర్ణ జయంతి కాంప్లెక్స్‌లో బుధవారం నుంచి శుక్రవారం వరకు పంపిణీ చేయనున్నారు. 10, 11 తేదీల్లో కేబీఆర్ పార్కు, గ్రీన్ ల్యాండ్ హోటల్ సమీపంలో, బల్కంపేట ఎల్లమ్మ ఆలయం, కొత్వాల్‌గూడ ఎకోపార్కు, ట్యాంక్‌బండ్, సచివాలయం, మాదాపూర్ మై హోమ్ నవద్వీప సమీపంలో, నానక్‌రాంగూడ హెచ్‌జీసీఎల్ కార్యాలయం. 11వ తేదీన హైకోర్టు, సికింద్రాబాద్ గణేష్ ఆలయం, 11, 12 తేదీల్లో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్, వనస్థలిపురం రాజీవ్‌గాంధీ పార్కు, వాయుపురి రిక్రియేషన్ సెంటర్. 12వ తేదీన మెహిదీపట్నం రైతుబజార్, దుర్గంచెరువు పార్కు ప్రవేశ ద్వారం, పాతబస్తీలోని వేదిక్ ధర్మప్రకాశ్ స్కూల్, కూకట్‌పల్లి మెట్రో క్యాష్ అండ్ క్యారీ. 12, 13 తేదీల్లో జూబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయం, ఎన్టీఆర్ గార్డెన్ పక్కన హెచ్ఎండీఏ గ్రౌండ్. 13న సఫిల్‌గూడ పార్కు.

### కామారెడ్డి బిసి డిక్లరేషన్,కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం

## బిసిబి సిసాధన అమలుకై భవిష్యత్తు కార్యాచరణ గురించి రౌండ్ టేబుల్ సమావేశం



హైదరాబాద్, సెప్టెంబర్ 8 (వన్‌నేషన్): సోమాజిగూడ ప్రెస్ క్లబ్ (మంగళవారం) జరిగింది ఈ సమావేశంలో బీసీ ఏ సాధన ఐక్య కార్యచరణ సమితి కార్యదర్శి డాక్టర్ గుండ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగింది. బీసీఏ సాధన ఐక్యకార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ విలేకరుల సమావేశానికి ఈ అంశాన్ని ప్రజలకు వాస్తవ రూపంలో చేరవేయాలని



ఆయన కోరారు పూర్తి వివరాల కోసం డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ బీసీ బిఏ-సాధన ఐక్యకార్యాచరణ సమితి 9676990777 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని ఆయన కోరారు ఈ సమావేశంలో మహేష్ ముదిరాజ్ జగన్మోహన్ ముదిరాజ్ బాబు రాజేందర్ ముదిరాజ్ ప్రొఫెసర్ యాదయ్య ముదిరాజ్ రాజయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు డాక్టర్ గుండ్ల శీను ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులను బిసి డి గ్రూప్ నుంచి ఏ గ్రూప్ లోకి మార్చడానికి ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు బీసీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మంత్రులు జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించి ప్రజలకు అదృష్టం మేరకు జిల్లా స్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## బంగారు మైసమ్మ తల్లి బోనాల జాతర ఘనంగా నిర్వహణ



హైదరాబాద్, సెప్టెంబర్ 8 (వన్‌నేషన్): తెలంగాణ ఎన్జీవో సంఘం హైదరాబాద్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు, TNGOs పాఠశాల విద్యాశాఖ హైదరాబాద్ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.డి. ఫక్రుద్దీన్ అహ్మద్ ఆధ్వర్యంలో బంగారు మైసమ్మ తల్లి బోనాల జాతరను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఎన్జీవో సంఘం కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం. హుస్సేని ముజీబ్, కేంద్ర సంఘం సహాయ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, కస్తూరి వెంకటేశ్వర్లు, TNGOs హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కాలిద్, శంకర్, పబ్లిసిటీ సెక్రటరీ వైదిక్ శాస్త్ర, PRO జహంగీర్, ా-ా వహీద్, రామకృష్ణ, మహమ్మద్, TJAC సిటీ చైర్మన్ శ్రీకాంత్, TJAC కన్వీనర్ ఎం.బి. కృష్ణ యాదవ్, ఎ+ా సెంట్రల్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, చందు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఎస్.ఎం. హుస్సేని ముజీబ్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మీయతకు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న తెలంగాణ సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు వాటి విశిష్టతను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ ఎన్జీవో సంఘం నిరంతరం కృషి చేస్తూనే, ఉద్యోగుల మధ్య ఐక్యతను పెంపొందించేలా సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ముజీబ్ అన్నారు. ఉద్యోగులందరూ ఐక్యంగా ఉంటూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి పాఠశాల విద్యాశాఖ సంచాలకుల కార్యాలయం అదనపు సంచాలకులు శ్రీ సత్యనారాయణ రెడ్డి, హైదరాబాద్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు శ్రీ సోమిరెడ్డి, హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ యాదయ్య, అదనపు అధికారి శ్రీ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల విద్యాశాఖ హైదరాబాద్ కార్యాలయ అదనపు అధికారి శ్రీ సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా అదనపు అధికారి శ్రీ పూర్ణచందర్, ప్రాంతీయ సంయుక్త సంచాలకుల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

ఉన్నత న్యాయస్థాన ప్రభుత్వ న్యాయవాదులు, అదనపు ప్రభుత్వ న్యాయవాదులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమ నిర్వహణలో TNGOs పాఠశాల విద్యాశాఖ కేంద్ర ఫోరం అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.డి. ఫక్రుద్దీన్ అహ్మద్, సీనియర్ నాయకులు ఎం.డి. ఉస్మాన్ పాషా, ఉపాధ్యక్షులు భాస్కర్, శ్రీ ఆర్. అశోక్, యుగేష్, రవి, జాయింట్ సెక్రటరీలు రమేష్, సుదర్శన్, జయంత్ రెడ్డి, ఠాకూర్, మొయిన్, పబ్లిసిటీ సెక్రటరీలు ఎం.వై. రవి, ఫెరోజ్ అహ్మద్, అరుణ జ్యోతి, ఆర్గనైజేషన్ సెక్రటరీలు కె. శ్రీనివాస్, శివ, ఎ. శేఖర్, కల్చరల్ సెక్రటరీ అఖిలుద్దీన్, ఈసీ మెంబర్లు యోగి, శివ తదితరులు సమన్వయం చేశారు. పాఠశాల విద్యాశాఖ ఫోరం సభ్యులు, ఉద్యోగులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని డా. ముజీబ్ ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఫోరం సభ్యులు, ఉద్యోగులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, భక్తులందరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# బంగారు మైసమ్మ తల్లి బోనాల జాతర ఘనంగా నిర్వహణ






హైదరాబాద్, సెప్టెంబర్ 8 (వన్‌నేషన్):తెలంగాణ ఎన్జీవో సంఘం హైదరాబాద్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు, TNGOs పాఠశాల విద్యాశాఖ హైదరాబాద్ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.డి. ఫక్రుద్దీన్ అహ్మద్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ మాలోత్ దేవేందర్ కుమార్ ఆధ్వర్యంలో బంగారు మైసమ్మ తల్లి బోనాల జాతరను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు.

ఈ కార్యక్రమానికి తెలంగాణ ఎన్జీవో సంఘం కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం. హుస్సేని ముజీబ్, కేంద్ర సంఘం సహాయ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, కస్తూరి వెంకటేశ్వర్లు, TNGOs హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కాలిద్, శంకర్, పబ్లిసిటీ సెక్రటరీ వైదిక్ శాస్త్ర, PRO జహంగీర్, APRO వహీద్, రామకృష్ణ, మహమ్మద్, ఒజీరూజ సిటీ చైర్మన్ శ్రీకాంత్, ఒజీరూజ కన్వీనర్ ఎం.బి. కృష్ణ యాదవ్, TNGO సెంట్రల్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, చందు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఎస్.ఎం. హుస్సేని ముజీబ్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మీయతకు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న తెలంగాణ సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు వాటి విశిష్టతను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ ఎన్జీవో సంఘం నిరంతరం కృషి చేస్తూనే, ఉద్యోగుల మధ్య ఐక్యతను పెంపొందించేలా సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ముజీబ్ అన్నారు. ఉద్యోగులందరూ ఐక్యంగా ఉంటూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి పాఠశాల విద్యాశాఖ సంచాలకుల కార్యాలయం అదనపు సంచాలకులు శ్రీ సత్యనారాయణ రెడ్డి, హైదరాబాద్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు శ్రీ సోమిరెడ్డి, హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ యాదయ్య, అదనపు అధికారి శ్రీ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల విద్యాశాఖ హైదరాబాద్ కార్యాలయ అదనపు అధికారి శ్రీ సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా అదనపు అధికారి శ్రీ పూర్ణచందర్, ప్రాంతీయ సంయుక్త సంచాలకుల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఉన్నత న్యాయస్థాన ప్రభుత్వ న్యాయవాదులు, అదనపు ప్రభుత్వ న్యాయవాదులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్యక్రమ నిర్వహణలో TNGOs పాఠశాల విద్యాశాఖ కేంద్ర ఫోరం అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.డి. ఫక్రుద్దీన్ అహ్మద్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ మాలోత్ దేవేందర్ కుమార్, సీనియర్ నాయకులు ఎం.డి. ఉస్మాన్ పాషా, ఉపాధ్యక్షులు భాస్కర్, శ్రీ ఆర్. అశోక్, యుగేష్, రవి, జాయింట్ సెక్రటరీలు రమేష్, సుదర్శన్, జయంత్ రెడ్డి, ఠాకూర్, మొయిన్, పబ్లిసిటీ సెక్రటరీలు ఎం.వై. రవి, ఫెరోజ్ అహ్మద్, అరుణ జ్యోతి, ఆర్గనైజేషన్ సెక్రటరీలు కె. శ్రీనివాస్, శివ, ఎ. శేఖర్, కల్చరల్ సెక్రటరీ అఖిలుద్దీన్, ఈసీ మెంబర్లు యోగి, శివ తదితరులు సమన్వయం చేశారు. పాఠశాల విద్యాశాఖ ఫోరం సభ్యులు, ఉద్యోగులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని డా. ముజీబ్ ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఫోరం సభ్యులు, ఉద్యోగులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, భక్తులందరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీ.. పర్సనల్.. ప్రభుత్వం

(1వ పేజీ తరువాయి)

చెప్పగలగాలి. అప్పుడే అపజయాలు విజయాలుగా మారుతాయి. నాయకులు పుట్టరు. తయారవుతారు. నేను నాయకుడిగా ఎదిగానంటే ఆ క్రెడిట్ చంద్రబాబుది కాదు.. సైకోది" అని వ్యాఖ్యానించారు. గోరంట్ల బుచ్చయ్యచౌదరి, రామానాయుడు, అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడు వంటి నాయకులను పార్టీలో ఆదర్శంగా తీసుకోవాలని, వారిలో ఒక్కొక్కరిదీ ఒక్కో శైలి అని వివరించారు. "నాయకులు ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి. బాధ్యతగా ఉండాలి. నాయకులుగా మనం ముందు వినగలగాలి. దీనిని నేను ప్రధాని మోదీ నుంచి నేర్చుకున్నాను. ప్రధానిగా ఉండి కూడా ఆయన నా నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటారు. నిరాడంబరతను ప్రజలు కోరుకుంటున్నారు. గ్రామాలకు వెళ్లినప్పుడు అందరినీ కలవాలి. మనమే వంద మందిని వెంటేసుకుని వెళ్లకూడదు.

# తొలిసారిగా అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ సదస్సుకు భారత్ ఆతిథ్యం

**IREC 2026కు హైదరాబాద్ వేదిక - 35కి పైగా దేశాల నుంచి 1,500 మందికి పైగా ప్రతినిధులు, రియల్ ఎస్టేట్ ప్రముఖుల రాక; భారత ప్రాజెక్టులను అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానించనున్న కొలాబధాన్**



హైదరాబాద్, సెప్టెంబర్ 8 (వన్‌నేషన్): భారత్ తొలిసారిగా అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్ (IREC)కు ఆతిథ్యం ఇవ్వనుంది. గ్లోబల్ రియల్ ఎస్టేట్ వేదికగా నిర్వహిస్తున్న ఈ సదస్సు ఏడో ఎడిషన్‌కు హైదరాబాద్ వేదిక కానుంది. సెప్టెంబర్ 25 నుంచి 27 వరకు 2026లో HITEX ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఈ సదస్సు జరగనుంది. రియల్ ఎస్టేట్ పరిశ్రమకు గ్లోబల్ బిజినెస్, నాలెడ్జ్ ప్లాట్‌ఫామ్‌గా నిర్వహిస్తున్న IREC India 2026లో 35కి పైగా దేశాల నుంచి 1,500 మందికి పైగా ప్రతినిధులు, పరిశ్రమ ప్రముఖులు పాల్గొననున్నారు. ఇందులో రియల్ ఎస్టేట్ నిపుణులు, డెవలపర్లు, పెట్టుబడిదారులు, విధాన రూపకర్తలు, ఆర్థిక సంస్థలు, టెక్నాలజీ కంపెనీలు, పరిశ్రమ సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు.

"ది డోర్ టు వాట్ హ్యాపెన్స్ నెక్స్ట్" అనే థీమ్‌తో నిర్వహించే IREC 2026లో ప్రపంచ రియల్ ఎస్టేట్ రంగాన్ని పునర్నిర్మిస్తున్న వివిధ అంశాలపై చర్చలు జరుగుతాయి. మారుతున్న ఆర్థిక ప్రాధాన్యతలు, అంతర్జాతీయ పెట్టుబడి ప్రవాహాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రాప్‌టెక్, డీప్‌టెక్, సుస్థిర అభివృద్ధి, మారుతున్న వర్క్‌ప్లేస్‌లు, భవిష్యత్ నగరాలు, రియల్ ఎస్టేట్ యాజమాన్యం, పెట్టుబడులకు సంబంధించిన కొత్త విధానాలు వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. ఈ సదస్సు ద్వారా భారత రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన భాగస్వాములకు అంతర్జాతీయ మార్కెట్లు, పెట్టుబడిదారులు, ప్రొఫెషనల్ నెట్‌వర్క్‌లు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, అంతర్జాతీయ ఉత్తమ విధానాలతో ప్రత్యక్షంగా అనుసంధానం ఏర్పడనుంది. అదే సమయంలో భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ సామర్థ్యాలను అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించే అవకాశాన్ని కల్పించనుంది.

నేషనల్ అసోసియేషన్ ఆఫ్ రియల్టర్స్-ఇండియా చైర్మన్ శ్రీ సుమంత్ రెడ్డి అరిని మాట్లాడుతూ, IREC 2026 భారత రియల్ ఎస్టేట్ రంగానికి ఒక ముఖ్యమైన మైలురాయి. మన దేశంలోని డెవలపర్లు, నిపుణులు, ప్రాజెక్టులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పనిచేసే స్థాయికి చేరుకున్నాయి. తదుపరి దశలో అంతర్జాతీయ సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, భారత్ ప్రపంచ మార్కెట్లతో నేరుగా అనుసంధానం అయ్యే వేదికలను నిర్మించాల్సిన అవసరం ఉంది. IRECను హైదరాబాద్‌కు తీసుకురావడం ద్వారా ఆ తలుపులను తెరిచి, భారత రియల్ ఎస్టేట్‌ను మరింత విస్తృతమైన గ్లోబల్ ఎకోసిస్టమ్‌లో భాగంగా నిలిపే అవకాశం లభిస్తోంది" అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, బలమైన టెక్నాలజీ, సేవల రంగ వ్యవస్థ, కాస్మోపాలిటన్ ప్రతిభ, చురుకైన రియల్ ఎస్టేట్ రంగం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిష్ఠాత్మక ఎడిషన్‌కు హైదరాబాద్‌ను ఎంపిక చేశారు.

IREC 2026 చైర్ శ్రీ శైలేందర్ సింగ్ మాట్లాడుతూ, IREC 2026 వెనుక ఉన్న ఆలోచన చాలా సులభం. ప్రపంచ రియల్ ఎస్టేట్ రంగంలో తదుపరి దశలో ఏమి జరుగుతుందో దానితో భారత్‌ను అనుసంధానించేందుకు ఒక వేదికను సృష్టించడం. టెక్నాలజీ, మూలధనం, సుస్థిరత, మారుతున్న వినియోగదారుల అభిరుచులు, పట్టణ అభివృద్ధికి సంబంధించిన కొత్త విధానాల కారణంగా ఈ రంగంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. IREC ఈ చర్చలన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకురావడంతో పాటు వ్యాపారం, సహకారానికి అర్థవంతమైన అవకాశాలను సృష్టిస్తుంది" అన్నారు.

IREC 2026 సాధారణ రియల్ ఎస్టేట్ సదస్సుకు మించి మూడు పరస్పరం అనుసంధానమైన వేదికలను తీసుకురానుంది. అవి ఇంటర్నేషనల్ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్, ప్రాప్‌టెక్ అండ్ రియల్ ఎస్టేట్ ఇన్నోవేషన్ షోకేస్, లగ్జరీ ప్రాపర్టీ ఎక్స్‌పో. ఈ మూడు కలిసి నాలెడ్జ్, పెట్టుబడులు, టెక్నాలజీ, ప్రాజెక్టులు, ప్రొఫెషనల్ నెట్‌వర్క్‌లు, వినియోగదారులను అనుసంధానించే సమగ్ర వ్యవస్థను రూపొందించనున్నాయి.

మీహీ గ్రూప్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మీహీ రెడ్డి మాట్లాడుతూ, "వికసిత్ భారత్ 2047 దిశగా భారతదేశ ప్రయాణం ప్రపంచ స్థాయి నగరాలు, ప్రజల పెరుగుతున్న ఆకాంక్షలకు అనుగుణంగా ఉండే అభివృద్ధి ప్రాజెక్టులపై ఆధారపడి ఉంటుంది. హైదరాబాద్ ప్రముఖ గ్లోబల్ రియల్ ఎస్టేట్ గమ్యస్థానంగా ఎదగడానికి అన్ని విధాలా అనుకూలంగా ఉంది. IREC India 2026కు టైటిల్ స్పాన్సర్‌గా మా భాగస్వామ్యం ఈ నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రస్తుతం 4 మిలియన్ చదరపు అడుగులకు పైగా నిర్మాణంలో ఉండగా, 20 మిలియన్ చదరపు అడుగుల లక్ష్యంతో మీహీ =ముఖ్తీ నాణ్యత, అనుభవంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను నిర్మించేందుకు కట్టుబడి ఉంది" అన్నారు.

IREC 2026లో కీలకమైన అంశంగా కొలాబధాన్ నిలవనుంది. భారతదేశంలోని రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రొఫెషనల్ నెట్‌వర్క్‌లతో అనుసంధానించి, అంతర్జాతీయ మార్కెట్లను చేరుకునేందుకు సహాయపడే ప్రత్యేక బీ2బీ వేదికగా ఇది పనిచేయనుంది. డెవలపర్లు, రియల్ ఎస్టేట్ నిపుణులు, పెట్టుబడిదారులు, అంతర్జాతీయ వ్యాపార నెట్‌వర్క్‌ల మధ్య పరస్పర చర్చలకు ఈ వేదిక అవకాశం కల్పిస్తుంది. దీర్ఘకాలిక వాణిజ్య సంబంధాలు, కొత్త మార్కెట్ అవకాశాలను సృష్టించడం దీని ప్రధాన లక్ష్యం.

MSN Realty సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్ శ్రీ వెంకట్ రమణ బండి మాట్లాడుతూ, "రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్లు ఇక కేవలం సేల్స్ ఛానల్ మాత్రమే కాదు. వారు డెవలపర్ ఎకోసిస్టమ్‌లో కీలక భాగం. వారి మార్కెట్ నైపుణ్యం, కస్టమర్ సంబంధాలు, దీర్ఘకాలిక పారదర్శక భాగస్వామ్యాల ద్వారా మా అభివృద్ధికి వారు అందిస్తున్న సహకారాన్ని MSN Realtyలో మేము ఎంతో విలువైనదిగా భావిస్తున్నాం" అన్నారు.

ప్రపంచంలోనే అతిపెద్ద రియల్ ఎస్టేట్ ట్రేడ్ ఆర్గనైజేషన్‌గా, 1.4 మిలియన్ సభ్యులకు ప్రాతినిధ్యం వహిస్తున్న నేషనల్ అసోసియేషన్ ఆఫ్ రియల్టర్స్ (NAR) అధ్యక్షుడు శ్రీ కెవిన్ బ్రౌన్ IREC 2026 కోసం భారత్‌ను సందర్శించనున్నారు. ఆయనతో పాటు ఫీూ= భాగస్వామ్య సంఘాల ప్రతినిధులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర ప్రముఖ పరిశ్రమ ప్రతినిధులు కూడా పాల్గొననున్నారు. డిజైన్, అభివృద్ధి, టెక్నాలజీ, కస్టమర్ అనుభవం వంటి రంగాల్లో భారత రియల్ ఎస్టేట్ పరిశ్రమ మరింత అభివృద్ధి చెందుతున్న సమయంలో IREC 2026 జరుగుతోంది. IREC 2026 సరిహద్దులు దాటి భాగస్వామ్యాలు, పెట్టుబడులపై చర్చలు, ప్రొఫెషనల్ రిఫరల్ నెట్‌వర్క్‌లు, టెక్నాలజీ భాగస్వామ్యాలు, కొత్త వ్యాపార సంబంధాలను సులభతరం చేయడంతో పాటు, రియల్ ఎస్టేట్ రంగ భవిష్యత్తును ప్రభావితం చేసే అవకాశాలు, సవాళ్లపై భారతీయ మరియు అంతర్జాతీయ భాగస్వాములు పరస్పరం చర్చించుకునే వేదికను అందించనుంది.

Printed, Published and Owned by K.YOUVARAJ Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: K.YOUVARAJ, RNI No. APTEL/2010/33523, E-mail: onenation014@gmail.com.